# Visit to India of H.E. Sheikh Dr. Ahmed Nasser Al-Mohammad Al-Sabah, Foreign Minister and MOS for Cabinet Affairs, State of Kuwait (March 17-18, 2021)

March 18, 2021

---

## కువైట్ విదేశాంగ మంత్రి మరియు కేబినెట్ వ్యవహారాల సహాయ మంత్రి (ఎంఓఎస్) గౌరవనీయ షేక్ డా. అహ్మద్ నాసర్ అల్-మహమ్మద్ అల్-సాబాహ్ భారత్ పర్యటన (మార్చి 17-18, 2021)

మార్చి 18, 2021

గౌరవనీయ విదేశీ వ్యవహారాల మంత్రి (ఈఏఎం) డా. ఎస్. జైశంకర్ ఆహ్వానం మేరకు, కువైట్ విదేశాంగ మంత్రి మరియు కేబినెట్ వ్యవహారాల సహాయ మంత్రి (ఎంఓఎస్) గౌరవనీయ షేక్ (డా.) అహ్మద్ నాసర్ అల్-మహమ్మద్ అల్-సాబాహ్ 2021 మార్చి 17-18 తేదీల్లో భారత్‌లో పర్యటించారు. ఇరువురు మంత్రులు 18 మార్చి 2021న ఉదయం సమావేశమయ్యారు అలాగే భారత్-కువైట్‌ల మధ్య సంబంధాల్లోని అన్ని అంశాలనూ సమీక్షించారు, అదేవిధంగా ప్రాంతీయ పరిణామాలపై చర్చించారు. ఇరు దేశాల మధ్య నెలకొన్న సాంప్రదాయ మరియు స్నేహపూర్వక సంబంధాలను మరింత జోరందుకునేలా చేయడానికి అవసరమైన మార్గాలను కూడా వారు అన్వేషించారు.

ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీని ఉద్దేశించి కువైట్ ప్రధాన మంత్రి గౌరవనీయ షేక్ సాబాహ్ ఖాలిద్ అల్-హమాద్ అల్-సాబాహ్ రాసిన లేఖను కూడా విదేశాంగ మంత్రి గౌరవనీయ షేక్ డా. అహ్మద్ నాసర్ ఈఏఎంకు అందజేశారు. విదేశాంగ కార్యాలయ సంప్రదింపులు మరియు జాయింట్ వర్కింగ్ గ్రూపుల వంటి అన్ని ద్వైపాక్షిక సంస్థాగత చర్చలన్నింటికీ జాయింట్ కమిషన్ సమావేశం (జేసీఎం) ఒక ప్రధానమైన వేదికగా వ్యవహరిస్తోంది. హైడ్రోకార్బన్స్, కార్మికులు మరియు రాకపోకలు, అలాగే ఆరోగ్య సంరక్షణపై ప్రస్తుతం ఉన్న జాయింట్ వర్కింగ్ గ్రూపు (జేడబ్ల్యూజీ)లకు తోడు, కొత్తగా పెట్టుబడులు, రక్షణ మరియు భద్రత తదితరాలపై జేడబ్ల్యూజీలను ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు.

2021 ఫిబ్రవరిలో 2,00,000 డోసుల 'మేడిన్ ఇండియా' కోవిషీల్డ్ వ్యాక్సిన్‌లను కువైట్‌కు సరఫరా చేసినందుకు గాను విదేశాంగ మంత్రి గౌరవనీయ షేక్ డా. అహ్మద్ నాసర్ భారత ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. కోవిడ్-19 మహమ్మారి సమయంలో పెద్దయెత్తున భారతీయ పౌరులకు కువైట్‌లో ఆశ్రయం కల్పించినందుకు,

అలాగే వారి బాగోగులపై శ్రద్ధతో వ్యవహరించినందుకు గాను కువైట్ ప్రభుత్వం మరియు నాయకత్వానికి విదేశీ వ్యవహారాల మంత్రి ధన్యవాదాలు తెలిపారు. భారతీయ పౌరులు మళ్లీ త్వరలోనే కువైట్‌కు పెద్ద సంఖ్యలో తరలివెళ్లడాన్ని మొదలుపెడతారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కోవిడ్-19 మహమ్మారిపై పోరాటంలో కువైట్‌కు భారత్ తన చేదోడును కొనసాగిస్తుందని కూడా ఆయన పేర్కొన్నారు. ఆరోగ్య భద్రత రంగంలో సహకారాన్ని మరింత పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని ఇరు పక్షాలు నొక్కిచెప్పాయి.

కువైట్‌కు అతిపెద్ద వాణిజ్య భాగస్వామ్య దేశాల్లో భారత్ కూడా ఒకటిగా ఉంది. ఇంధనం, వాణిజ్యం, ఆరోగ్య సంరక్షణ, రక్షణ మరియు భద్రత, శాస్త్ర-సాంకేతికత, ఐటీ, సైబర్ భద్రత, సాంస్కృతిక, విద్య మరియు పర్యాటకం రంగాల్లో సంబంధాలను మరింత బలోపేతం అలాగే విస్తృతం చేసుకోవడానికి కీలకమైన అవకాశాలు ఉన్నాయి. భారత్‌లోని ఇంధనం, మౌలిక సదుపాయాలు, ఆహార భద్రత, ఆరోగ్య సంరక్షణ మరియు విద్య వంటి విభిన్న రంగాల్లో కువైట్ నుంచి మరిన్ని పెట్టుబడులను విదేశీ వ్యవహారాల మంత్రి ఆహ్వానించారు.

తాజా ప్రాంతీయ మరియు అంతర్జాతీయ పరిణామాలను కూడా ఇరువురు మంత్రులు సమీక్షించారు, అలాగే బహుళపక్ష వేదికల్లో పరస్పర ప్రయోజనం కలిగిన అంశాలపై సన్నిహితంగా సమన్వయంతో మెలిగేందుకు అంగీకరించారు. తమ మధ్య దౌత్య సంబంధాలకు 60వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని 2021-22 సంవత్సరంలో ఇరు పక్షాలు ఉమ్మడిగా వేడుకలను జరుపుకోనున్నాయి.

**న్యూఢిల్లీ**

**మార్చి 18, 2021**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.